


# సేవకుడు

**మూలవాక్యము:-**

**యెష 42:1** ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనిన వాడు నా ప్రాణమునకు ప్రియుడు అతని యందు నా ఆత్మను ఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనుపరుచును.

**యెష 50:10** మీలో యెహోవాకు భయపడి ఆయన సేవకుని మాట వినువాడెవడో? వెలుగు లేకయే చీకటిలో నడుచువాడు యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను..

ప్రియమైన సహోదరి, సహోదరులారా మరొక ప్రాముఖ్యమైన అంశాన్ని ధ్యానిద్దాము. ఏమనగా “దేవుని సేవకుడు” ఎవరైతే దేవునిని మాత్రమే సేవిస్తారో వారు దేవుని సేవకులుగా పరిగణించబడుతారు. ఈలాగున దేవుని సేవకుడుగా 100 శాతం మాదిరిగా ఉన్నవారు “యేసు క్రీస్తు” మాత్రమే సేవకుడు అనే వ్యక్తికి ఒకే తత్వం ఉంటుంది. ఆ తత్వాన్ని సేవాతత్వం అంటారు. దేవుని సేవకుడుగా, దేవుని స్తుతించడం, ఆరాధించడం, ఆయనను మహిమ పరచడంతో పాటు ఆయన చెప్పిన ప్రతి పని చేయగలగాలి. యేసు క్రీస్తు వారు చివరి నిమిషం వరకు దేవునిని సేవించడంలో సఫలమై సేవకుడుగా విజయవంతమైనాడు.

ఎటువంటి సేవాతత్వాన్ని యేసు క్రీస్తు చూపించినారో ఆ సేవాతత్వములోని లక్షణాలు మనము చూద్దాం.

**1. జ్ఞానియైన సేవకుడు:-** **మార్కు 6:2** విశ్రాంతి దినము వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో బోధింపనారంభించెను. అనేకులు ఆయన బోధ విని ఆశ్చర్యపడి ఈ సంగతులు ఇతనికి ఎక్కడ నుండి వచ్చెను. ఇతనికియ్యబడిన ఈ జ్ఞానమెట్టిది? ఇతని చేతుల వలన ఇట్టి అద్భుతములు చేయబడుచున్నవి? ఇదేమి?

**లూకా 2:47** ఆయన మాటలు వినిన వారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి.

**లూకా 2:52** యేసు జ్ఞానమందును, వయస్సుయందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెను.

**2. విధేయత కలిగిన సేవకుడు:-** **హెబ్రీ 5:7** శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింప గల వానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి,భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను.

**3. శ్రమపడే సేవకుడు:-** **1పేతు 4:1** క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి.

**4. ధైర్యపరిచే సేవకుడు:-** **యోహా 16:33** నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును;అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను.

**5. అంగీకరింపబడిన సేవకుడు:-** **హెబ్రీ 5:7** శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింప గల వానికి ప్రార్ధనలను యాచనలను సమర్పించి,భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను.

**6. సేవాతత్వాన్ని నేర్పించిన సేవకుడు:-** **యోహా 13:14,15** కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.

**7. జయించిన సేవకుడు:-** **యోహా 16:33** నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి,నేను లోకమును జయించియున్నాననెను.

**ముగింపు:-**

సేవకుడు అన్న పదము క్రైస్తవ్యంలో మాత్రమే ఎక్కువగా చూస్తుంటాము. **కీర్తన 116:16** లో గమనిస్తే దావీదు చెప్తున్నాడు.నేను నిజముగా నీ సేవకుడను నీ సేవకురాలి కుమారుడను అని సాక్ష్యమిస్తున్నాడు. దావీదు నిజముగా అని ప్రస్తావించాడు అంటే అబద్ధ సేవకుడు, అసత్యసేవకుడు ఉండే అవకాశం ఉంది. ఈ రోజుల్లో నిజమైన సేవకులు ఎక్కువ మంది లేరు గనుక క్రైస్తవ్యానికి మచ్చ ఏర్పడింది. క్రీస్తుని పోలి నడువవలసిన సేవకులు వారి స్వబుద్ధిని ఆధారం చేసుకొని నడుస్తున్నారు గనుక క్రీస్తుని చూపించడంలో విఫలమవుతున్నారు.

ఓ సేవకా! నీవు నిజమైన సేవకుడు అని సాక్ష్యం సంపాదించ గలిగినావా? నీవు చేస్తున్న సేవ క్రీస్తును పోలి వుందా? నీలో క్రీస్తుని విశ్వాసులు చూడగలుగుతున్నారా?

పైన చెప్పబడిన లక్షణాలు క్రీస్తు లక్షణాలు, క్రీస్తు నిజమైన సేవకుడుగా మన ముందు మాదిరిగా ఉన్నారు. కాబట్టి సేవ చేస్తున్న మనమందరము క్రీస్తును పోలి చేద్దాము అనే తీర్మానాన్ని తీసుకుందాం.

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకు అనుగ్రహించును గాక.**